# మలేరియా వ్యాధిని అరికట్టాలి

**ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి**

**దోమల వ్యాప్తిని అరికట్టాలి**

**గ్రామాల్లో అవగాహన కల్పించిన వైద్యసిబ్బంది**




షాబాద్ : చందనవెల్లిలో మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

షాబాద్, ఏప్రిల్ 25: మలేరియా వ్యాధిని అరికట్టాలని చందనవెల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రణీత్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా షాబాద్, చందనవెల్లి ప్రాథమిక కేంద్రాల్లో వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. దోమ తెరల ఉపయోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చున్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సుందర్‌నాయక్, వైద్యసిబ్బంది కళావతి, నీలరాణి, గోపాల్, సువర్ణ, నవీన్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** మలేరియా వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని వైద్యాధికారి సరిత అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఇబ్రహీంపట్నంలో వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు సరిత మాట్లాడుతూ.. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పీపీయూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో ..




మాడ్గులలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది




కేశంపేట అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతున్న డాక్టర్ నిఖిత

**కేశంపేటలో ర్యాలీ**

కేశంపేట : మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ నిఖిత ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యకూడలిలోని అంబేద్కర్ విగ్రహంవద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలు మలేరియా వ్యాధి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ఏఎన్ఎంలు, ఆశల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, అన్ని గ్రామాల ఆశలు పాల్గొన్నారు.

**మాడ్గులలో..**

మాడ్గుల : ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మాడ్గుల వైద్యాధికారి మోహన్‌నాయక్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సిబ్బందితో కలిసి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలోని సిబ్బంది హేములాల్, జయమ్మ, అనసూయ, మనోహర్‌రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 25: షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. దాతల సహకారంతో కొనసాగుతున్న నిర్మాణ పనుల్లో భాగంగా శుక్రవారం కళాశాల రెండో అంతస్తు స్లాబ్ పనులను నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన, వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, రఘు, బస్వం, సుదర్శన్, రాజు, నర్సింహులు, కృష్ణ, ఇబ్రహీం, కృష్ణ, శ్రీశైలం, మోహన్, రాజేశ్, ఖదీర్, అశోక్, యాదగిరి, వెంకట్, నర్సింహ, సీతారాం, అర్జున్‌లక్ష్మణ్, దిలీప్ పాల్గొన్నారు.



స్లాబ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



చేవెళ్ల రూరల్, ఏప్రిల్ 25 : చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవునిఎర్రవల్లి వార్డుకు చెందిన ఎదిరె రాములుకు ఇటీవల గొంతు ఆపరేషన్ జరిగింది. అతడు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, రూ.60వేల చెక్కును మంజూరైంది. శుక్రవారం నగరంలోని ఎంపీ కార్యాలయంలో బాధితుడు ఎదిరె రాములుకు హైదరాబాద్ బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు మాణిక్యరెడ్డి అందజేశాడు. అదేవిధంగా శేరిలింగంపల్లికి చెందిన కె.బాలు నాయక్‌కు మంజూరైన రూ.42వేల సీఎం సహాయ నిధి చెక్కును బాధితుడికి ఆయన పంపిణీ చేశాడు.

## ఎల్ ఆర్ఎస్ బాధ్యులతో సమావేశం

కేశంపేట, ఏప్రిల్ 25: ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న బాధ్యులతో మండల పరిషత్ అధికారులు శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం 2020లో దరఖాస్తు చేసుకున్నవారికి ప్రభుత్వ రుసుం చెల్లించేందుకు ఈ నెల 30వరకు గడువు ఉండడంతో దరఖాస్తుదారులను పిలిచి మాట్లాడారు. ఇప్పటి వరకు 10200ప్లాట్లను క్రమబద్ధీకరించాలని దరఖాస్తులు అందాయని, 3219మంది ప్లాట్ల యజమానులు 25శాతం రాయితీతో ఫీజును చెల్లించాని, మిగతావారు ఫీజును చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కిష్టయ్య, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్లాట్ల యజమానులు పాల్గొన్నారు.

## నేడు భూభారతిపై అవగాహన సదుస్సు

కొత్తూరు, ఏప్రిల్ 25: నేడు భూభారతిపై జరిగే అవగాహన సదుస్సులో కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొంటారని కొత్తూరు తహసీల్దార్ రవీందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తసహీల్దార్ మాట్లాడారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రతి మండలంలో సమావేశాలను ఏర్పాటు చేస్తున్నదని వివించారు. శనివారం కొత్తూరు మున్సిపల్ కార్యాయలంలో జరిగే కార్యక్రమానికి కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే శంకర్ హాజరవుతారని, ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్

## రజతోత్సవ సభ వాల్ పోస్టర్ విడుదల

కడ్తాల్, ఏప్రిల్25: మండల పరిధిలోని పోశమ్మగడ్డ గ్రామంలో కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ పర్యటించి ఇంటింటికీ తిరిగి హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న తేదీన జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీ ఎత్తున తరలిరావాలని మహిళలను కోరారు. సభకు సంబంధించి వాల్ పోస్టర్‌ను మహిళలతో కలసి శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలోని మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**సభకు తరలిరండి**

చేవెళ్ల రూరల్ : రేపు వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు చేవెళ్ల మండలవ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరుతూ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తూ.. గోడలపై వాల్ పోస్టర్లు అతికిస్తున్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధి ఈర్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ ఆధ్వర్యంలో ప్రతి వార్డు, గల్లీలో రజతోత్సవ వాల్ పోస్టర్లు అతికించారు. కార్యక్రమంలో జనార్దన్, శివకుమార్, మోదినిషా, మాణిక్యం, సురేశ్ గౌడ్, గణేశ్ పాల్గొన్నారు.



సభ వాల్ పోస్టర్లు అతికిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ తదితరులు

# ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య



మంచాల: ఆరుట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ముస్లిం నాయకులు

**పహల్గాం ఘటనను నిరసిస్తూ ర్యాలీలు**

**పాల్గొన్న మైనార్టీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, యువకులు**

షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 24: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ముస్లిం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం దాడిని ఖండిస్తూ జాతీయ జెండాలతో పట్టణంలో భారీ నిరసన ర్యాలీ తీశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని అణిచివేసే విధంగా కేంద్రం ప్రభుత్వం కృషి చేయాలన్నారు. విహారయాత్రకు వెళ్లిన వారిపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి ప్రాణాలను తీయడం హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు హఫీజ్, మునవ్వర్‌అలీ, హఫీజ్‌సయ్యద్ అజార్, సయ్యద్ ఇబ్రహీం, బాబర్ ఖాన్, సర్వర్‌పాషా, జమృత్‌ఖాన్, రబ్‌జామి, జాకిర్‌హుస్సేన్, అసద్, గౌస్‌జానీ, మహబూబ్, ముబీన్ ఖాన్, ముబారక్‌అలీఖాన్, కబీర్‌అహ్మద్, అలీంసకిబ్, ముస్తాక్‌హుస్సేన్, పాషా, తాహేర్, ఖదీర్, సలీం పాల్గొన్నారు.

**నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు**

కేశంపేట : జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలోని మసీదులో మైనార్టీలు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేసి నిరసనలు చేపట్టారు. కార్యక్రమంలో ఎస్‌డీ సలీమ్, ఎండీ షకీల్, ఎస్‌డీ గౌస్, ఎస్‌డీ వాహిద్, ఎండీ గౌస్, ఎస్‌డీ సల్మాన్ పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో..**

ఇబ్రహీంపట్నం : ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ శుక్రవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ముస్లింలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పర్వేజ్, మునీర్, మహ్మద్‌గౌస్, అక్సార్, జహీర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**కొవ్వొత్తులతో ర్యాలీ**

యాచారం : మండలంలోని మొండిగౌరెల్లిలో రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, చిన్నారులు గురువారం రాత్రి జాతీయ జెండాలతో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు ఉన్నారు.

పెద్దఅంబర్‌పేట : కశ్మీర్‌లో పర్యాటకులపై జరిపిన ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ.. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలో కొవ్వొత్తులతో స్థానికులు ర్యాలీ నిర్వహించారు.

**నల్ల బ్యాడ్జీలతో..**

మంచాల : మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు ఎండీ సలాం, ఎండీ జానిపాషా, బాబుమియా, యూసుఫ్, జహంగీర్, అక్బర్, సద్దాం, జహంగీర్ పాల్గొన్నారు.

**కొత్తూరు మండలంలో..**

**కొత్తూరు :** మండలంలోని ఇన్ముల్‌నర్వలో శుక్రవారం పహల్గాంలో జరిగిన దాడిని నిరసిస్తూ ముస్లింలు ర్యాలీ తీశారు. అనంతరం పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం చేశారు.

**దిగ్భ్రాంతిని కలిగించింది..**

షాబాద్ : ఉగ్రవాదం అణిచివేతలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ రంగారెడ్డిజిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాద దాడిలో 26మంది పర్యాటకులు మృతిచెందడం దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి జంగయ్య, పార్టీ నాయకులు తదితరులున్నారు.

## వెంటనే హామీలను అమలు చేయాలి

తుర్కయాంజాల్, ఏప్రిల్ 25 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మాధవరెడ్డి అన్నారు. హామీలను అమలు చేయాలని కోరుతూ శుక్రవారం రంగారెడ్డి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ సత్తయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ, అమలులో మాత్రం షరతులు విధించి రైతులను మోసం చేసిందని అన్నారు. వెంటనే ప్రభుత్వం ప్రతి హామీని అమలు చేయాలని కోరుతూ డీసీసీబీ చైర్మన్ సత్తయ్యకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. స్పందించిన సత్తయ్య రైతుల అంశాలను సర్కార్ దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ, రైతు భరోసా అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



డీసీసీబీ చైర్మన్ సత్తయ్యకు వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

## మున్సిపల్ కమిషనర్‌గా రవీందర్‌రెడ్డి

తుర్కయంజాల్, ఏప్రిల్ 25: మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి సెలవుపై వెళ్లిన నేపథ్యంలో అంబర్‌పేట్ మున్సిపల్ కమిషనర్ రవిందర్‌రెడ్డికి తుర్కయాంజాల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సీడీఎంఏ టి కే శ్రీదేవి ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు ఆయన అదనపు బాధ్యతలను స్వీకరించారు.

## పామాయిల్ సాగుతో అధిక లాభాలు

కేశంపేట, ఏప్రిల్ 25: పామాయిల్ సాగుతో అధిక లాభాలు ఆర్జించవచ్చని ఉద్యానవనశాఖ షాద్‌నగర్ అధికారిణి హిమబిందు అన్నారు. కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామంలోని రైతు వేదికలో పామాయిల్ సాగు చేసిన రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు, సలహాలను అందజేసి మాట్లాడారు. పామాయిల్ తోటలు సాగు చేస్తున్నవారు మొక్కలను పెంచడంలో ఎరువులను తగిన మోతాదులో ఉపయోగించాలన్నారు. శాస్త్రవేత్తలు, ఉద్యానవనశాఖ అధికారుల సూచనలు పాటిస్తూ పంటలను సాగు చేస్తే అధిక లాభాలు ఆర్జించవచ్చున్నారు. ఈ పంట సాగుకు చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని, తగిన మెళకువలు పాటిస్తే మంచి ఆదాయం వస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ రాంమోహన్‌రావు, ఏఈవోలు వినయ్, సుధ, నిఖిల్, రాజేశ్వరి, ప్రశాంత్, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉద్యానవనశాఖ అధికారిణి హిమబిందు

## దోమల నివారణకు జీహెచ్ఎంసీ చర్యలు



మూసీలో గుర్రపుడెక్కను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

**గుర్రపు డెక్కను తొలగిస్తున్న అధికారులు**

**అత్తాపూర్ నుంచి మలక్ పేట్**

బండ్లగూడ, ఏప్రిల్ 25: ప్రజల పాలిట శాపంగా మారిన దోమల వృద్ధికి మూలమైన గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించడానికి జీహెచ్ఎంసీ సుదీర్ఘమైన ప్రణాళికలతో పనులను ప్రారంభించింది. అత్తాపూర్ డివిజన్ నుంచి మలక్‌పేట మూసీకి ఉత్తర దక్షిణ దిక్కులలో హిటాచితో ఉత్తర దక్షిణ దిక్కులలో హిటాచిలతో గుర్రపు డెక్కన్ తొలగించే కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ అధికారులు మొదలు పెట్టారు. దీనికి తోడు దోమలు మరల వృద్ధి చెందకుండా ఉండేందుకు డ్రోన్ల సాయంతో యాంటీ లార్వాలను పిచికారీ చేస్తున్నారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలో ప్రారంభమైన ఈ గుర్రపు డెక్క తొలగింపులు రెండో బాలాజీ విభాగం అధికారి నామాల శ్రీనివాస్‌తోపాటు సహాయ అధికారులు లక్ష్మీనారాయణ ఉదయ్‌లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. మూడు నెలల పాటు మూడు నెలల పాటు ఈ గుర్రపుడెక్క తొలగింపు కార్యక్రమం కొనసాగుతున్నట్లు వారు తెలిపారు. ఇటీవల కాలంలో మూసీ పరివాహక ప్రాంతాల్లో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

షాబాద్, ఏప్రిల్ 25: పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొబ్బిలిగామ, సోలీపేట్ గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో రైతులు అందుబాటులో ఉండి తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది గోపి, విద్యాసాగర్, సుధాకర్, శ్రీను, రైతులు పాల్గొన్నారు.



పశువుకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది






## మురుగు తొలగించండి..

పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 25: మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం ఆర్కేనగర్‌లోని రహదారులను మురుగు ముంచెత్తుతున్నది. కాలనీలోని పలు వీధుల్లోని మురుగు మర్రిపల్లి ప్రధాన రహదారిపై చేరుతూ కంపుకొండుతున్నది. వాహనదారులతో రద్దీగా ఉండే ఈ మార్గంలో భారీ వాహనాల వెనక వచ్చే ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వాహనాలు ముందు వెళ్తుంటే మురుగు చిల్లుతున్నదని, దుర్వాసనను భరించలేకపోతున్నారమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి, మురుగు సమస్యను తీర్చాలని విన్నవిస్తున్నారు.

## అనుమతుల్లేకుండా ఇండ్ల నిర్మాణం చేపడితే చర్యలు

కడ్తాల్ , ఏప్రిల్ 25: మండల కేంద్రంలో అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం చేపడితే చర్యలు తీసుకుంటామని కడ్తాల్ పంచాయతీ కార్యదర్శి అల్లాజీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఇటీవల పలు చోట్ల ఎలాంటి అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నట్లు తమకు పలు ఫిర్యాదులు అందడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ మేరకు సర్వే నెంబర్ 8లోని ఓ వెంచర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. వెంటనే ఇండ్ల నిర్మాణాలను నిలిపివేయాలని సదరు నిర్మాణదారులకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కూడా అక్రమ ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారిపై ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సరైన పత్రాలతో గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకున్న తర్వాతే ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, అదే విధంగా స్థలాలకు సంబంధించి కొనుగోలుదారులు మోసపోవద్దని ఇంటి స్థలాలకు సంబంధించిన పూర్తి పత్రాలను పరిశీలించాకే కొనుగోలు చేయాలన్నారు. ఎలాంటి ఇంటి పత్రాలు లేని స్థలాలను కొనుగోలు చేసి మోసపోవద్దని ఇబ్బందులకు గురి కావొద్దని ఆయన సూచించారు.



కార్యాలయంలో మాట్లాడుతున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి అల్లాజీ



## అలరించిన కూచిపూడి ప్రదర్శన

కొండాపూర్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మాదాపూర్ శిల్పారామంలో శుక్రవారం కళాకారుల ప్రదర్శన అలరించాయి. పద్మావతి ఆర్ట్స్ అకాడమీ, సూత్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ గురువర్యులు క్రాంతికిరణ్ శిష్య బృందం ప్రదర్శన అలరించింది. సహస్ర, లక్ష్మి, అమూల్య, అదితి, దేవంశీ, చర్విత, పర్ణిక, ప్రద్యుతి, వణ్మయి, వీక్షిత్ , వినమ్ర, విశాఖ, క్షీరజ, ఆరాధ్య ప్రదర్శించి మెప్పించారు.

## రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా రానున్నారు: కొప్పుల

మన్సూరాబాద్, ఏప్రిల్ 25: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధి కె.వి.ఆర్ కన్వెన్షన్ హాల్ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కనీవినీ ఎరుగని రీతిలో రజతోత్సవ సభ జరగబోతుందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభను ఉద్దేశించి చేసే ప్రసంగంపై ప్రజలు ఆసక్తితో ఉన్నారన్నారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, అందుకే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు జంకుతోందన్నారు. ఆదివారం నిర్వహించే సభ దేశానికే మార్గ నిర్దేశం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంగల్ చంద్ర మోహన్, వల్లబ్ అరుణ్ కుమార్, బాలరాజు ఉన్నారు.